# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 38 | పేజీలు: 5 | వెల: రూ.4/- | మంగళవారం 30 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా
## బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్



హైదరాబాద్, సెప్టెంబర్ 29 (నమస్తే ఉదయం): హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా వీసీ సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. గత నాలుగేండ్లుగా ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు నిర్వహిస్తున్న సజ్జనార్‌ను.. మూడు రోజుల క్రితం ప్రభుత్వం హైదరాబాద్ సీపీగా బదిలీ చేసింది. ఇప్పటి వరకు సీపీగా ఉన్న సీవీ ఆనంద్‌ను హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా ట్రాన్స్‌ఫర్ చేసింది. దీంతో మంగళవారం ఉదయం సీపీ కార్యాలయంలో ప్రత్యేక పూజల అనంతరం సీవీ ఆనంద్ నుంచి సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు.



## ఢిల్లీ బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 (నమస్తే ఉదయం)

బీజేపీ ఢిల్లీ శ్రేణుల్లో సంబరాలు నెలకొన్నాయి. దీన్ దయాళ్ మార్గ్‌లో కొత్తగా నిర్మించిన ఢిల్లీ బీజేపీ కార్యాలయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ముఖ్యమంత్రి రేఖాగుప్తా, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్, పలువురు కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమలో పాల్గొన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయానికి సవిరీపంలోనే ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు కాగా, ప్రస్తుతం పండిట్ పంత్ మార్గ్ నుంచి పని చేస్తున్న ఢిల్లీ బేజీపీ కార్యాలయం ఇక నుంచి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ మార్గ్ నుంచి పనిచేయనుంది. ఇప్పటి వరకూ అద్దె కుండటం, తాత్కాలిక కార్యాలయాల్లో పని చేసిన బీజేపీ కార్యాలయానికి ఇప్పుడు సొంత కార్యాలయం రావడం, అదికూడా నవరాత్రి రోజుల్లో ప్రారంభం కావడం పార్టీ శ్రేణుల్లో సంబరాలు నింపింది. బీజేపీ కొత్త కార్యాలయాన్ని 825 చదరుపు విరీటర్ల ప్లాట్‌లో ఐదు అంతస్తులతో నిర్మించారు. వాహనాల పార్కింగ్ కోసం రెండు బేసమెంట్ లెవెల్స్ ఉన్నాయి. ఎకో-ఫ్రెండీ, అధునాతన సౌకర్యాలతో కార్యాలయాన్ని డిజ్కెన్ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో కాన్ఫరెన్స్ రూమ్, రెసెప్షన్ ఏరియా, కాంటిన్, 300 సీట్ల సామర్థ్యం కలిగిన ఆడిటోరియం ఏర్పాటు చేసారు. రెండో అంతస్తులో పార్టీ సెల్స్, సిబ్బందికి వసతి కల్పించారు. మూడో ఫ్లోర్ పార్టీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలకు కేటాయించారు. టాప్ ఫ్లోర్‌ను ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి (ఆర్గన్కెజేషన్)కు రిజర్వ్ చేశారు. ఢిల్లీ ఎంపీలు, రాష్ట్ర స్థాయి ఇన్‌చార్జి నేతలకు రూములు కేటాయించారు. రూ.2.23 కోట్ల వ్యయంతో కొత్త కార్యాలయ నిర్మాణం జరిగింది.

తెలంగాణలో మోగిన
# స్థానిక ఎన్నికల నగారా

బీసీ రిజర్వేషన్ల జీవో విడుదలతో లైన్ క్లియర్.. షెడ్యూల్ విడుదల





- అక్టోబర్ 9 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం
- మొత్తం ఐదు దశల్లో ఎన్నికల పోలింగ్ నిర్వహణ
- రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు
- మూడు విడతల్లో సర్పంచ్ స్థానాలకు పోలింగ్
- రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుముదిని

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (నమస్తే ఉదయం)

తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బిసి రిజర్వేషన్లపై భారీ కసరత్తు జరిగినా చివరకు 42 శాతం బిసి రిజర్వేషన్లకు జివో విడుదల కావడంతో స్థానికఎన్నికలకు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5,749 ఎంపీటీసీ, 656 జడ్పీటీసీ స్థానాలకు, 12,733 గ్రామ పంచాయతీలు, 1లక్షా12వేల288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని వివరాలు వెల్లడించారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్

..మిగతా 2లో



భారీ బతుకమ్మకు
# రెండు గిన్నిస్ రికార్డులు

- అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డులు
- ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుక
- హాజరైన మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి





హైదరాబాద్, సెప్టెంబర్ 29 (నమస్తే ఉదయం)

హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డు సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. భారీ బతుకమ్మ చుట్టూ మహిళలు లయబద్ధంగా ఆడారు. మంత్రి సీతక్క బతుకమ్మ పాట పాడి అలరించారు.

స్థానిక సమరానికి
# బీజేపీ సై

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై ప్రజలు విసిగిపోయారు: రాంచందర్ రావు
- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల
- మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ
- కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు విమర్శలు
- ఎన్నికలను ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేశారని ఆరోపణ
- స్థానిక ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు తమవేనని ధీమా

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (నమస్తే ఉదయం)

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో, ఈ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్‌తో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కూడా ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, ఈ ఎన్నికల ఫలితాలు దానికి నిదర్శనంగా నిలుస్తాయని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రపతి, గవర్నర్ల పేర్లతో ఇప్పటివరకు ఎన్నికలను అనవసరంగా ఆలస్యం

..మిగతా 2లో





ఢిల్లీ ఎన్నికలైనా, గల్లీ అయినా
# గెలిచేది బీఆర్ఎస్



- తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల... బీఆర్ఎస్‌దే గెలుపన్న కేటీఆర్
- ఏ ఎన్నికలు వచ్చినా గెలుపు తమదేనన్న కేటీఆర్
- కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల మోసాన్ని ఎండగడతామని ఉద్ఘాటన
- ప్రజలకు గుర్తుచేసేందుకే 'బాకీ కార్డులు' తెచ్చామన్న బీఆర్ఎస్

2



విదేశీ సినిమాలపై
## 100 శాతం సుంకం

- ట్రంప్ సంచలన నిర్ణయం...
- ట్రూత్ సోషల్ వేదికగా సంచలన పోస్ట్ చేసిన అమెరికా అధ్యక్షుడు
- అమెరికా బయట చిత్రీకరించే సినిమాలపై భారీగా పన్ను
- ఇతర దేశాలు అమెరికా సినీ పరిశ్రమను దొంగిలించాయని తీవ్ర ఆరోపణ
- ప్రపంచ సినీ పరిశ్రమలో ప్రకంపనలు సృష్టిస్తున్న ట్రంప్ నిర్ణయం

2

## ఢిల్లీ ఎన్నికలైనా, గల్లీ అయినా

# గెలిచేది బీఆర్ఎస్

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (నమస్తే ఉదయం)

తెలంగాణలో ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీదే గెలుపని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు తమ పార్టీ పూర్తి సన్నద్ధతతో ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు బాకీ పడిందని, వారి మోసాన్ని ప్రజల ముందు ఉంచేందుకే 'బాకీ కార్డులు' తీసుకొచ్చామని తెలిపారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికలకు ముందు 'గ్యారెంటీ కార్డుల' పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను గారడీ చేసిందని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను విస్మరించిందని, కాంగ్రెస్ చెప్పిన 'అభయహస్తం' కాస్తా 'భస్మాసుర హస్తం'గా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మోసాన్ని ప్రజలకు గుర్తు చేసేందుకే తమ పార్టీ 'బాకీ కార్డుల'ను తెరపైకి తెచ్చిందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తనదైన శైలిలో విమర్శలు చేశారు. ఉన్న హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోవడం మానేసి, కొత్త నగరాన్ని నిర్మిస్తానంటూ ఆయన ఫోజులు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనపై గ్రామాల్లోని రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు తమకు అనుకూలంగా ఉన్నాయని, ప్రజలు తిరిగి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఏ ఎన్నికలు ఎదురైనా బీఆర్ఎస్ విజయం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.






## పైరసీ గ్యాంగ్ పట్టివేత

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (నమస్తే ఉదయం)

సినిమాల పైరసీ వల్ల నిర్మాతల కష్టం వృథా అవుతోందని, ఈ పరిశ్రమ బాగా ప్రభావానికి గురవుతోందని హైదరాబాద్ సీపీసీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. పైరసీపై తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పేర్కొన్నారు. నాలుగు నెలలు కష్టపడి దర్యాప్తు చేశామని గుర్తుచేశారు. దేశంలో మొదటి సారి పైరసీ చేస్తున్న ఓ గ్యాంగ్‌ను పట్టుకున్నామని వెల్లడిరచారు. 2023లో భారత దేశంలోని చిత్ర పరిశ్రమ రూ. 22,400 కోట్లు పైరసీతో నష్టపోయిందని చెప్పుకొచ్చారు సీపీ సీవీ ఆనంద్. 2024లో తెలుగు చిత్ర పరిశ్రమ రూ. 3,700 కోట్లు నష్టపోయిందని తెలిపారు. ఈ అంశాలన్నీ దృష్టిలో ఉంచుకుని సమగ్ర దర్యాప్తు చేశామని పేర్కొన్నారు. పైరసీ మూవీస్ వల్ల ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు కూడా ప్రేక్షకులు అలవాటు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఓ వెబ్‌సైట్, టెలిగ్రామ్ ద్వారా పైరసీ మూవీలు స్ట్రీమింగ్ చేస్తున్నారని వివరించారు. సర్వర్స్ హ్యాకింగ్‌తో పాటు క్యామ్ కార్డర్ ద్వారా నిందితులు సినిమాలను పైరసీ చేస్తున్నారని తెలిపారు. బెట్టింగ్ గేమింగ్ యాప్స్ నిర్వాహకులు పైరసీ చేసేవారికి డబ్బులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు సీపీ సీవీ ఆనంద్. బెట్టింగ్ యాప్ నిర్వాహకులు పైరసీ మూవీల ద్వారా వారి యాప్‌లను ప్రచారం చేసుకుంటున్నారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు అందుకున్న వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. తమిళ్ బ్లాస్టర్స్, ఫైవ్ మూవీ రూల్స్, తమిళ్ మూవీ వెబ్‌సైట్ లలో పైరసీ సినిమాలను అందుబాటులో ఉంచుతున్నారు. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన జానా కిరణ్ కుమార్ అత్తాపూర్‌లోని మంత్ర మాల్ థియేటర్‌లో సినిమా కాపీ చేశాడు. ఫిర్యాదు అనంతరం 44 మంది అనుమానితులను విచారించిన తర్వాత అసలు నిందితుడు జానా కిరణ్ కుమార్‌గా తేలింది. చాలా సినిమాలని అత్తాపూర్‌లోని మంత్ర థియేటర్‌లో మొబైల్‌తో రికార్డ్ చేసి సిరిల్ అనే వ్యక్తికి అందచేశారు. నలబై మూవీలు థియేటర్‌లో కాపీ చేశాడు. ప్రతి సినిమాకు 300 నుంచి 400 డాలర్లను బిట్ కాయిన్స్ రూపంలో కిరణ్ కుమార్ తీసుకుంటున్నాడు. అనంతరం క్రిఫ్టో కరెన్సీ ట్రేడిరగ్ ఫ్లాట్ ఫాంని ఉపయోగించి ఇండియన్ కరెన్సీలోకి మార్చుకుంటున్నారు. సినిమా పైరసీ చేయడానికి అనువైన సీటు చూసుకుని టికెట్ బుక్ చేసుకుని హై ఎండ్ కెమెరా ఉన్న ఫోన్‌తో రికార్డ్ చేస్తారు. స్క్రీన్ ఆఫ్ ఉన్నా కెమెరాల్లో వీడియో రికార్డ్ చేసే యాప్ ద్వారా అనుమానం రాకుండా ఇదంతా చేస్తున్నారు. అలాగే, బీహార్‌కు చెందిన అర్సలన్ అహ్మద్ కూడా హిందీ భోజ్‌పురి సినిమాలు రికార్డ్ చేసి సిరిల్‌కు పంపుతాడని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు


## కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులపై

## రాజీపడే ప్రసక్తి లేదు

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (నమస్తే ఉదయం)



కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులపై రాజీపడే ప్రసక్తి లేదని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, సాగునీటి వినియోగదారుల సంఘాల అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. సాగునీటి సంఘాలతో చెరువులు, కాలువలను నిర్వహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని ఆయన వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం దీనిపై నిర్ణయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మొదట చెరువులతో ప్రారంభించి పెద్ద ప్రాజెక్టుల వరకు విస్తరిస్తామని ఆయన తెలిపారు. ప్రతి సంఘానికి నీటి పారుదల శాఖ నుంచి ఒక అధికారి కన్వీనర్‌గా ఉంటారని వెల్లడించారు. రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్, సభ్యులతో చర్చించిన తర్వాత సంఘాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచాలన్న కర్ణాటక నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో వాదనలు వినిపిస్తామని ఆయన అన్నారు. తుమ్మిడిహట్టి ఆనకట్ట కోసం సవరణలతో డీపీఆర్ సిద్ధం చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కేబినెట్ ఆమోదం తర్వాత ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు చేపడతామని మంత్రి పేర్కొన్నారు. ప్రాజెక్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అల్మట్టి ఎత్తు పెంచవద్దనే అంశంపై సుప్రీంకోర్టులో స్టే ఉందని తెలిపారు. అల్మట్టి ఎత్తు పెంపునకు తాము వ్యతిరేకమని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేస్తామని తెలిపారు. వాదనలు వినిపించడానికి సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌ను నియమించినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలోనే కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని అన్నారు. రేపు ఢిల్లీకి వెళ్లి కేంద్రమంత్రిని కలుస్తానని చెప్పారు.



## పొంగి పొర్లుతున్న

## తెలుగు రాష్ట్రాల ప్రాజెక్టులు

### శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద ప్రవాహం

నిజామాబాద్ సెప్టెంబర్ 29 (నమస్తే ఉదయం)

తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులైన సింగూరు, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, నాగార్జునసాగర్‌లకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రవాహంతో జలాశయాలు నిండు కుండలా మారాయి. దీనితో అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టులోకి వరద ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు ప్రాజెక్టు 10 గేట్లను ఎత్తి దిగువకు నీటిని మొదటి పేజీ తరువాయి... విడుదల చేస్తున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 158 టీఎంసీల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 94,383 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, 96,003 క్యూసెక్కులను బయటకు పంపుతున్నారు. 29.917 టీఎంసీల పూర్తి సామర్థ్యం గల ప్రాజెక్టులో ప్రస్తుతం 18.237 టీఎంసీల నీరు ఉంది. ఇక నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి కూడా భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. 39 గేట్లను ఎత్తివేసి 4,10,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులోకి 3,40,000 క్యూసెక్కుల నీరు వస్తోంది. 1091 అడుగుల పూర్తి స్థాయి నీటి మట్టానికి, ప్రస్తుతం 1083.30 అడుగుల వద్ద ఉంది. 80.5 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి, ప్రస్తుతం 54.623 టీఎంసీల నీటి నిల్వ ఉంది. కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 1,50,244 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు 21 గేట్లను ఎత్తివేసి 1,51,144 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు కాగా, ప్రస్తుతం 1401.22 అడుగుల వద్ద ఉంది. అలాగే, 17.802 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి ప్రస్తుతం 12.736 టీఎంసీల నీటి నిల్వ ఉంది. నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి రికార్డు స్థాయిలో ఇన్ ఫ్లో కొనసాగుతోంది. ప్రాజెక్టులోని 26 గేట్లను ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 5,86,379 క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే మొత్తాన్ని బయటకు పంపుతున్నారు. ప్రాజెక్టు నీటిమట్టం 585.50 అడుగులకు చేరింది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 44.3 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది.

## విదేశీ సినిమాలపై

## 100 శాతం సుంకం

న్యూయార్క్ సెప్టెంబర్ 29 (నమస్తే ఉదయం)

అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ మరోసారి యావత్ ప్రపంచాన్ని షాక్ గురిచేసే నిర్ణయం తీసుకున్నాడు. ఇకపై అమెరికా వెలుపల నిర్మించే చిత్రాలపై 100 శాతం సుంకం విధిస్తామని తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. అమెరికా బయట నిర్మించి అమెరికాలో విడుదల చేయాలనుకునే అన్ని సినిమాలపై 100 శాతం సుంకం విధించబోతున్నాం. ఇతర దేశాలు మా సినిమా వ్యాపారాన్ని దొంగిలించాయి. చిన్న పిల్లాడి చేతిలోంచి మిఠాయిని దొంగిలించినట్లు మా వద్ద నుంచి సినిమా వ్యాపారాన్ని లాక్కున్నాయని రాసుకొచ్చారు. కాలిఫోర్నియాకు ఉన్న బలహీన, అసమర్థత గవర్నర్ వల్ల ఈ పరిస్థితి వచ్చిందని ట్రంప్ ఆరోపించాడు. అందువల్ల, ఈ దీర్ఘకాలంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించడానికి, నేను యునైటెడ్ స్టేట్స్ వెలుపల నిర్మించబడే అన్ని సినిమాలపై 100 శాతం సుంకం విధించారు. ఈ చర్యతో అమెరికా సినిమా పరిశ్రమను అగ్రస్థానంలో నిలుపుతానని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఒకప్పుడు అమెరికన్ సినిమాలకు మారుపేరుగా ఉన్న హాలీవుడ్ ఇప్పుడు ఇబ్బందుల్లో పడిందని, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లు ప్రేక్షకులను సినిమా థియేటర్లకు వెళ్లడానికి ఇష్టపడటం తగ్గించాయని తెలిపారు. బాక్సాఫీస్ అమ్మకాలలో గణనీయమైన తగ్గుదల కనిపించింది అని చెప్పుకొచ్చాడు. అయితే ఈ కొత్త సుంకాలు ఎప్పటి నుంచి, అమల్లోకి వస్తాయి. వాటిని ఎలా విధిస్తారు అనేది దానిపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయంతో భారతీయ సినిమాలపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశం ఉందని సినీరంగ నిపుణులు భావిస్తున్నారు. ఎందుకంటే అమెరికాలో తెలుగు సినిమాలకు పెద్ద మార్కెట్ ఉంది. ఇప్పుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో అమెరికాలో తెలుగు సినిమాల విడుదలపై ప్రభావం చూపుతుంది.



## మహిమాన్వితమైన అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే కష్టాలు తొలగిపోతాయి

### కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 29 (నమస్తే ఉదయం) దుర్గామాత అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే ఎలాంటి కష్టాలైనా తొలగిపోతాయని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా జరిగిన ప్రత్యేక పూజలకు కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఇంద్రానగర్ భవాని సేవా సమితి అనిల్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, కమిటీ సభ్యులు భవాని ప్రసాద్, రాఘవేంద్ర, వంశీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## దుర్గాదేవి కృప కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

### ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 29 (నమస్తే ఉదయం) దుర్గామాత అమ్మవారి కృప కటాక్షంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అమ్మవారిని వేడుకున్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ ఆర్య వైశ్య సంఘం, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ట్రస్ట్ కమిటీ నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ శ్రీ సరస్వతి దేవి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడి చైర్మన్ రామయోగి ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ దసరా నవరాత్రుల సందర్భంగా ప్రజలు ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలను శ్రద్ధగా నిర్వహిస్తున్న తీరును అభినందించారు. స్థానిక యువత, కాలనీ వాసులు ఎంతో శ్రద్ధగా, భక్తి భావంతో మాత ఉత్సవాలను జరుపుకుంటున్న తీరు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రజలందరికీ ఐశ్వర్యం, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని తల్లిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కమిటీ సభ్యులు, వై శ్యా సంఘం అధ్యక్షులు దిలీప్ గుప్తా, నాగేష్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, బిక్షపతి, పుల్లయ్య గుప్తా, కిరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నూతన డిసిపిగా యోగేష్ గౌతం

### నూతన రాజేంద్రనగర్ డిసిపి గా బాధ్యతలు స్వీకరించిన యోగేష్ గౌతమ్

### కొత్త డిసిపి యోగేష్ గౌతమ్ కు బాధ్యతలు అప్పజెప్పిన పూర్వపు డిసిపి చింతమనేని శ్రీనివాస్




రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ పోలీస్ డివిజన్ నూతన డిసిపి గా యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పదవి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం రాజేంద్రనగర్ లోని పశు వైద్య విశ్వవిద్యాలయంలో గల డీసీపీ కార్యాలయంలో యోగేష్ గౌతమ్ పూర్వపు డిసిపి చింతమనేని శ్రీనివాస్ నుండి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన డిసిపి యోగేష్ గౌతమ్ ప్రసంగిస్తూ... అసాంఘిక శక్తుల పట్ల పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విగాథం కలిగించే వారి పట్ల పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు సంపూర్ణ భద్రత కల్పించాలన్నారు. పూర్వపు డిసిపి చింతమనేని శ్రీనివాస్ కు రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ... రాజేంద్రనగర్ ప్రజలతో మాకు ఎంతో అనుబంధం ఉందని అందరితో కలిసి ప్రజలకు సంపూర్ణ భద్రత కల్పించడం జరిగిందన్నారు. నూతన డిసిపి యోగేంద్ర గౌతమ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ పూర్వపు డిసిపి చింతమనేని శ్రీనివాస్ కు వీడ్కోలు పలికిన వారిలో అదనపు డీసీపీ, రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో రెడ్డి, మైలార్దేవ్ పల్లి ఇన్స్పెక్టర్ నరేందర్, అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, శంకర్పల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ లకు పాటు పలువురు అధికారులు సిబ్బంది ఉన్నారు.

# ఆర్టీఐ దరఖాస్తుల సమాచారం ఇవ్వడం అధికారుల బాధ్యత



గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29(నమస్తే ఉదయం) సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం పౌరులు ఆయా శాఖల నిర్దేశిత సమాచారం నిబంధనల ప్రకారం అడిగినప్పుడు నిర్ణీత సమయంలో ఇవ్వడం సంబంధిత అధికారుల బాధ్యత అని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ (రెవిన్యూ) అన్నారు.సమాచార హక్కు చట్టం కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం గద్వాల ఐడిఓసిలోని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) చాంబర్లో జిల్లా స్థాయి అప్పిలేట్ అథారిటీ, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులతో ఆర్టిఐ దరఖాస్తుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులను దరఖాస్తుదారులు ఆర్టిఐ ప్రకారం సమాచారం అడిగినప్పుడు నిబంధనల ప్రకారం తమ వద్ద ఉన్న సమాచారాన్ని కచ్చితంగా ఇవ్వాలన్నారు. ఇదివరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష నిర్వహించే వాళ్ళమని, ఇకపై ప్రతినెల సమావేశం ఉంటుందన్నారు. ప్రతినెల ఆయా శాఖలకు ఆర్టిఐ దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, ఎన్నింటికి సమాచారం ఇచ్చారు, అప్పిలేటి స్థాయిలో ఎన్ని ఉన్నాయో సమాచార కమిషనరేట్కు వివరాలు పంపించాల్సి ఉంటుందన్నారు. ఏదైనా శాఖలో పౌర సమాచార అధికారి, సహాయ అధికారి, అప్పిలేటు అధికారుల బదిలీలు జరిగినప్పుడు ప్రస్తుతం పనిచేస్తున్న అధికారుల పేర్లు, ఫోన్ నెంబర్లు తప్పులు లేకుండా బోర్డులో రాసి ఉంచాలన్నారు. ఈ సమావేశంలో ఏవో భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సృష్టిని కాపాడే అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ

**దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకలు**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 29 (నమస్తే ఉదయం)దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు ఉత్సవ కమిటీ ఆహ్వానాల మేరకు భువనేశ్వరి సమేత ద్వాదశ జోతిర్లింగల దేవాలయంలో పలు మండపాలలో ప్రతిష్టించిన దుర్గమాత అమ్మవారిని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని సత్యం శ్రీరంగం చేతులమీదుగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ నవరాత్రులు ఉపవాస దీక్షలు చేసినవారికి తప్ప కుండా మంచి జరుగుతుందని, ప్రపంచ మానవాళికి అందరికీ దైవ స్వరూపిణి అమ్మవారు అని అన్నారు. ఎక్కడైతే బోగముంటుందో అక్కడ మోక్షముండదు, ఎక్కడైతే మోక్షముంటుందో అక్కడ బోగముండదు కానీ అమ్మవారి భక్తులకు భోగ మోక్షాలు రెండు కలుగుతాయి అన్నారు. శక్తి స్వరూపిణి అయినా అమ్మవారి ఆరాధనతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, దైర్యం పెరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ ల అధ్యక్షులు మధు గౌడ్, కృష్ణ రాజ్ పుత్, మహేష్, సప్పిడి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్, ఈవో సతీష్, సుంకన్న, మస్తాన్ రెడ్డి, తిరుపతయ్య, రవి ముదిరాజ్, అంజిరెడ్డి, యూగేందర్, సత్యం యాదవ్, పవన్, జిబిన్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుంది

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( జవహర్ నగర్ ) సెప్టెంబర్ 29 ( నమస్తే ఉదయం) రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చందుకై డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు శ్రీకారం చుట్టిందని జోహార్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపోగు శ్రీకాంత్ యాదవ్ అన్నారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని 22 వ 25 వ డివిజన్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు జోహార్ నగర్ కార్పొరేషన్ కమిషనర్ వసంత ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని చెప్పారు. పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీహరి, సురేష్, మాజీ కార్పొరేటర్లు బింగి లావణ్య లావణ్య సతీష్ గౌడ్, గొడుగు వేణు ముదిరాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజు గౌడ్, రాజు యాదవ్, సత్య, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్ మచ్చ బొల్లారంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో బహుమతులను అందిస్తున్న కార్పొరేటర్ శ్రావణ్ కుమార్


## అంబరాన్నంటిన తెలంగాణ బతుకమ్మ సంబరాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ మున్సిపల్ ) సెప్టెంబర్ 29 ( నమస్తే ఉదయం ) సోమవారం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా అంబరాన్నంటిన తెలంగాణ బతుకమ్మ సంబరాలు మహిళలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మల్కాజ్గిరి నియోజకవర్గం అల్వాల్ మున్సిపాలిటీ పరిధి మచ్చ బొల్లారం తుల్జా భవన్ గ్రౌండ్లో పీఎం సాయి ప్రసాద్, పద్మినిల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను కన్నుల పండుగగా మహిళలు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ తో పాటు ముయ్యి సుజాత, జంతువుల వెంకటేష్ సుజాత, అజిత్ సాయి తదితరులు పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న వారికి నిర్వాహకులు బహుమతులను ప్రధానం చేశారు.



## జవహర్ నగర్ కార్పొరేషన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( జవహర్ నగర్ కార్పొరేషన్ ) సెప్టెంబర్ 29 ( నమస్తే ఉదయం) గౌరమ్మను కొంచి మొక్కడం వలన సకల సౌభాగ్యాలు కలుగుతాయని జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ అన్నారు. సోమవారం దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 28 వ డివిజన్లో బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కార్మికుల శంకర్ గౌడ్ పాల్గొని బతుకమ్మ వేడుకలను తిలకించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ గౌరమ్మను పూజించడం వలన సకల సౌభాగ్యాలు కలుగుతాయని అన్నారు. రంగురంగుల పూలకు అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు ఆటపాటలతో అందరిని అలరింప చేయడం. ఈ కార్యక్రమంలో రమేష్ చారి, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బూడిద వెంకటేష్ మాజీ సర్పంచ్ శంకర్ శంకర్ గౌడ్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు.



బీరప్ప గడ్డ కాలనీలో డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్నమల్లెపూల శ్రీకాంత్ యాదవ్

## జవహర్ నగర్ అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది

**మల్లెపూల శ్రీకాంత్ యాదవ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( జవహర్ నగర్ కార్పొరేషన్ ) సెప్టెంబర్ 29 ( నమస్తే ఉదయం ) జవహర్ నగర్ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని జవహర్ నగర్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. సోమవారం జవహర్ నగర్ అభివృద్ధిలో భాగంగా స్పెషల్ డెవలప్మెంట్ లో భాగంగా కార్పొరేషన్ పరిధి 22 వ డివిజన్ బీరప్ప గడ్డ కాలనీలో 6 లక్షల రూపాయల నిధులతో మున్సిపల్ అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ జహార్ నగర్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ లు పాల్గొని భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా పాలనలో పనులతో పరుగు పడుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వజ్రేష్ యాదవుల సహకారంతో జవహర్ నగర్ కొత్త పుంతలు తొక్కుతోందని ఆయన కొనియాడారు. బీరప్ప గడ్డ కాలనీ చైర్మన్ రమేష్, కాలనీవాసులు ఆంజనేయులు, భాస్కర్, లింగం, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుండి వినతులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

## ప్రజావాణిలో స్వీకరించిన సమస్యలు సత్వరమే పరిష్కరిస్తాం

**జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**

**ప్రజావాణికి 46 ఫిర్యాదులు**

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29(నమస్తే ఉదయం) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను సంబంధిత అధికారులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కొత్తకోటలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

కొత్తకోట సెప్టెంబర్ 29 (నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణం రచ్చ కట్ట వద్ద మహిళలు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మహిళల ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి ప్రజల ఆరాధ్య దేవంగా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. సోమవారం బతుకమ్మ తల్లిని కొత్తకోట పట్టణంలో ఊరేగింపుగా కోలాటాలు, బొడ్డెమ్మలతో ఆడుతూ పాడుతూ పట్టణ ప్రజలను ఆకట్టుకుంటూ ఘనంగా నిర్వహించి గోవింద హల్లి దగ్గర ఉన్న కోమటి కుంటలో బతుకమ్మను నిమజ్జనం చేశారు.

## లక్ష్మీరాం హరన్ అపార్ట్మెంట్‌లో కనుల పండుగగా బతుకమ్మ వేడుకలు



లక్ష్మీరాం హరన్ అపార్ట్మెంట్లో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్న మహిళలు



బతుకమ్మ ఆడడానికి సిద్ధమవుతున్న లక్ష్మీరాం హరన్ అపార్ట్మెంట్ నివాసితులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో సద్దుల బతుకమ్మ కన్నుల పండుగ జరిగింది. కొన్ని ప్రాంతాలలో సద్దుల బతుకమ్మ ఉత్సవం సోమవారం నిర్వహించారు. అత్తాపూర్ డివిజన్లోని లక్ష్మీరాం హరన్ అపార్ట్మెంట్లో సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ, దాండియా ఉత్సవాలు కోలాహలంగా జరిగాయి. ఈ ఉత్సవంలో మహిళలు, పురుషులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ సాంప్రదాయంలో బతుకమ్మ , ఉత్తరాది సంప్రదాయంతో దాండియా మినీ ఇండియా సంస్కృతిని తలపించింది.

# వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు





బుద్వేల్, సెప్టెంబరు 29 (నమస్తే ఉదయం) : సర్కిల్ పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సర్కిల్ పరిధిలోని ఆలయాలు, మండపాలు భక్తులతో కిటకిటలాడు తున్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు జగుతున్నాయి.పద్మశాలిపురం వెంకన్న గుట్ట దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా 8 వ రోజు సరస్వతి మాత అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు.

**బాబుల్ రెడ్డి నగర్ లో...**

నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించారు. అలాగే చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ వార్డ్ మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్తా చిన్నారులకు నోట్ బుక్స్, పెన్నులు, పలకలు పంపిణీ చేశారు. పూజా కార్యక్రమం లో సెంట్రింగ్ శంకర్, మల్లేష్, హనుమంతు, వెంకటేష్, కిషోర్, సందీప్, భరత్ పంతులు, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ లో ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవం

## రాజేంద్రనగర్‌లో దసరా ఉత్సవం

బుద్వేల్, సెప్టెంబరు 29 (నమస్తే ఉదయం) : రాష్ట్రీయ స్వయం సేవక సంఘం ఈ విజయ దశమి కి 100 సంవత్సరాలు పూర్తి చేసు కుంటున్న సందర్భంగా రాజేంద్ర నగర్ స్వామి వివేకానంద ప్రభాత్ శాఖా ఆధ్వర్యంలో విజయ దశమి ఉత్సవం ఆయుధ పూజ నిర్వహించారు, ఈ ఉత్సవం లో ముఖ్య అతిథిగా కవి, రచయిత, వాగ్గేయకారులు మన్నె మహాత్మా రావు (మన్నె శ్రీ) హాజరయ్యారు, ముఖ్య వక్త రాష్ట్రీయ స్వయం సేవక సంఘం చార్మినార్ భాగ,సహ బౌద్ధిక్ లాలూ యాదవ్ , నగర కార్యవహ బాలరాజ్ కార్యక్రమంలో ఉన్నారు,



ఆమ్ ఆద్మీ పార్టీ ఆద్వర్యంలో బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న హేమ జిల్లోజు సుదర్శన్

## ఆమ్ ఆద్మీ పార్టీ ఆద్వర్యంలో బతుకమ్మ వేడుకలు

బుద్వేల్, సెప్టెంబరు 29 (నమస్తే ఉదయం) : తెలంగాణ ఆడబిడ్డల బతుకమ్మ పండుగను ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ సుదర్శన్ జిల్లోజు. ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ వద్ద ఈ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథులుగా హీరో ప్రొడ్యూసర్ రామ్కీ . యాక్టర్ మహతి . ప్రొడ్యూసర్ బాబులాల్ పటేల్. ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జ్ కన్వీనర్ ఇది సుధాకర్. మాజీ కన్వీనర్ రాము గౌడ్ . సీనియర్ నాయకులు అనుసరి . సోల్మన్ రాజ్. దర్శనం రమేష్ . కొడంగల్ శ్రీనివాస్ . విజయ్ ముల్లంగి . రాకేష్ రెడ్డి. వివేకానంద చారి.లియాకత్ ఖాన్. అజీమ్. దేవిక. మౌనిక. పాల్గొనడం జరిగింది. రమ్య గౌడ్ . మంజుల. రాకేష్ సింగ్ కళామీడియా శ్రీనివాస్. సోషల్ మీడియా ఐషాన్ లు పాల్గొన్నారు.



### రాజేంద్రనగర్‌లో ఘనంగా

## సద్దుల బతుకమ్మ వేడుకలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29(నమస్తే ఉదయం)పూలనే పూజించే బతుకమ్మ పండుగను రాజేంద్రనగర్ లోని ఆడపడుచులు.. చిన్నా పెద్ద తేడా లేకుండా పాల్గొన్నారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాలనీలు మారుమోగాయి. సోమవారం తెలంగాణ సంప్రదాయమైన బతుకమ్మ పండుగను (సద్దుల బతుకమ్మ) మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.గునుగు, తంగేడు, తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలను సాయంత్రం కాలనీల్లోని కూడళ్లలోకి తీసుకొచ్చి బతుకమ్మ పాటలు పాడారు. అనంతరం రాజేంద్రనగర్ లోని పత్తి కుంట, పల్లె చెరువు, పెద్ద తాళ్లకుంట, జిహెచ్ఎంసి వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన బేబీ పాండ్ లలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



న్యూఢిల్లీ లోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐ ఎ ఆర్ ఐ) లోని పూస తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి జరిగిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న మహిళా అధికారులు



### అభివృద్ధి నిర్మాణ పనులలో

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి



**హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు**

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 29 (నమస్తే ఉదయం)డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత విషయంలో ఎక్కడ రాజపడే ప్రసక్తి లేదని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీలో రూ. 60.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం, కాలనీ వాసులతో కలసి స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆదిత్య నగర్ హైటెన్షన్ లైన్ సి సి రోడ్ పనులు మొదలు పెట్టామని, విజయదశమి సెలవులలో ట్రాఫిక్ తక్కువ ఉండటం వలన త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులతో కలసి పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది అని అన్నారు. పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



వాంబే కాలనిలో జరిగిన వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## వాంబే కాలనిలో దేవీ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

బుద్వేల్, సెప్టెంబరు 29 (నమస్తే ఉదయం) : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని వాంబే కాలనీలో సోమవారం దుర్గామాత అమ్మవారి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. 8వ రోజు శ్రీ సరస్వతి దేవి అలంకరణ రూపంలో అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు . చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి , వారికి పాఠ్య పుస్తకాలు, పలకలు అందజేసారు . అనంతరం అన్న ప్రసన్న కార్యక్రమం జరిగింది . పూజల లో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరికీ దేవి శరన్నవరాత్రి , దసరా శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ మహిళలు డివిజన్లోని ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733